గొప్ప వైద్య వేత్త డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి



డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న డాక్టర్ రణదీప్ గులేరియా, డాక్టర్ ద్వారకనాథ్‌రెడ్డి తదితరులు

నల్లకుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో మూడు పద్మ అవార్డులను స్వీకరించిన తొలి వైద్యుడు, గొప్ప వైద్య వేత్త డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డి అని పలువురు వక్తలు అభివర్ణించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నార్త్ బ్రాంచ్ ఆధ్వర్యంలో 5వ ఐఎంఏ తెలంగాణ స్టేట్ కన్‌హ - 2025 కార్యక్రమంలో భాగంగా ప్రపంచ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డి దంపతులను బుధవారం నగరంలోని కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎయిమ్స్ న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ రణదీప్ గులేరియా, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారకనాథ్ రెడ్డి హాజరై మాట్లాడారు. డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి తన వైద్య ప్రయాణంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.సురేంద్రనాథ్, డాక్టర్ జి.ఆర్.గణేష్‌రావు, డాక్టర్ బి.సాయిసుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

11వ విడత ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీసీపీ సృజన, ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 11వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని ప్రారంభించామని మహిళ, చిన్న పిల్లల రక్షణ విభాగం డీసీపీ కె.సృజన తెలిపారు. బుధవారం సైబరాబాద్ కమిషనరేట్‌లో చైల్డ్ ప్రొటెక్షన్ సెల్, పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సృజన మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ప్రతి ఏటా జూలైలో ఆపరేషన్ ముస్కాన్‌ను పోలీసులు, చైల్డ్ ప్రొటక్షన్ సెల్ అధికారులతో కలిసి చేపడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జూలై 1 నుంచి 31 వరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి మహిళలు, చిన్నారులను అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు బాలకార్మికులను రక్షిస్తామని తెలిపారు. సమావేశంలో ఏసీపీ కె.సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా పిల్లల సంరక్షణ కమిటీ ప్రతినిధి కె.నాగేందర్‌రెడ్డి, మేడ్చల్ ప్రతినిధి రాజారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీలతతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

'సిగాచి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి'

హైదరాబాద్ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడిన సిగాచి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల వేదిక హైదరాబాద్ యూనిట్ అధ్యక్షుడు సురేష్ బాబు డిమాండ్ చేశారు. సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన భారీ పేలుడు, తద్వారా జరిగిన తీవ్ర ప్రాణనష్టం పైన మానవ హక్కుల వేదిక బృందం బుధవారం నిజనిర్ధారణ జరిపింది. ఇంకా శవాల వెలికితీత పూర్తి కాకపోవడం, కంపెనీ పేరు తప్ప యాజమాన్యం పేర్లు ఇప్పటికీ బయటికి రాకపోవడం, మృతుల కుటుంబాలకు సమాచారం అందకపోవడం వంటి విషయాలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. నిజనిర్ధారణ బృందంలో మానవ హక్కుల వేదిక హైదరాబాద్ ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, కమిటీ సభ్యులు వసంతలక్ష్మి, రోహిత్ ఉన్నారు.

'57 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

రాంనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దళితులలో అత్యంత వెనుకబడిన ఎంబీసీ 57 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని 57 ఎంబీసీ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ మాల దాసరి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బైరి వెంకటేష్ మాట్లాడుతూ దళితులకు వచ్చే అన్ని ఫలాలు అట్టడుగున ఉన్న 57 కులాలకు కూడా దక్కాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మద్దెల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'దేశ ప్రజల ప్రయోజనాలు ట్రంప్ వద్ద తాకట్టు'

హిమాయత్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజల ప్రయోజనాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దగ్గర మోదీ తాకట్టు పెట్టారని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలిఉల్లాఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూర్ ధర్మేంద్ర ఆరోపించారు. అమెరికాలో నివసిస్తున్న భారతీయులపై దాడులు జరుగుతున్నా.. మోదీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అమెరికాలో భారతీయులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం చలో అమెరికన్ కాన్సులేట్ కార్యక్రమాన్ని చేపట్టారు. హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి ప్రారంభమైన నిరసనను సమీపంలోనే అడ్డుకుని నేతలను అరెస్టు చేసి అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిరసన కార్యక్రమంలో సమాఖ్య నేతలు శ్రీనివాసులు, సల్మాన్‌బేగ్, కల్యాణ్, నాగరాజు, మధుకర్, సునీల్ పాల్గొన్నారు.


బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కృషి చేయండి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఎమ్మెల్సీ కవిత లేఖ

హైదరాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం దక్కేలా కృషి చేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం ఓ లేఖ రాశారు. రాష్ట్రపతి ఆమోదానికి బిల్లులు పంపి చాలాకాలం అవుతోందని, బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు ఆమోదం తెలిపేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

స్పోర్ట్స్ పాలసీలో విజన్ కొరవడింది

- శాట్ మాజీ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్పోర్ట్స్ పాలసీలో విజన్ కొరవడి.. లోపభూయిష్టంగా ఉందని శాట్ మాజీ ఛైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం అబిడ్స్‌లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక పోటీలకు క్రీడాకారులను సన్నద్ధం చేసేందుకు అవసరమైన హై పెర్ఫార్మెన్స్ అకాడమీల స్థాపనపై నూతన క్రీడా విధానంలో కనీస ప్రస్తావన లేదని విస్మయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా పెంపు, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు నెగ్గిన వారికి ఇచ్చే ఉద్యోగాలపై పాలసీలో స్పష్టత ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు. శాట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కోచ్‌ల క్రమబద్ధీకరణ, కొత్త కోచ్‌ల నియామకాలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంపై కోచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. స్టేడియాలు, స్పోర్ట్స్ స్కూళ్ల ఆధునీకరణపై దృష్టి పెట్టాలని వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు.

మణికొండలో రూ. కోటిన్నర విలువైన డ్రగ్స్ స్వాధీనం

- ఇద్దరు స్మగ్లర్స్ అరెస్ట్

నార్సింగ్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మణికొండ మున్సిపాలిటీ వైఎస్ఆర్ కాలనీలో రూ. కోటిన్నర విలువైన 650 గ్రాముల హెరాయిన్ డ్రగ్స్, 84 గ్రాముల పాపీస్ట్రా మాదక ద్రవ్యాలను ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు స్మగ్లర్స్‌ను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఇద్దరు వ్యక్తుల వద్ద డ్రగ్స్ ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా మాదక ద్రవ్యాలను రాజస్థాన్ నుంచి నగరానికి దిగుమతి చేసుకున్నట్లు తెపారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

ఆరోగ్యమస్తు

జొన్న రొట్టెకు పెరుగుతున్న ఆదరణ ● విక్రేతలకు పెరుగుతున్న గిరాకీ

ఆశావహ జీవనశైలికి నిదర్శనమంటున్న నిపుణులు



రొట్టెలను ప్యాక్ చేయించి తీసుకుంటున్న యువతి

అల్లాపూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల జీవన శైలిలో కూడా మార్పు కనబడుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆహారపు అలవాట్లు కూడా ఆశావహ దృక్పథం దిశగా పయనిస్తున్నాయి. భార్యభర్తలు ఇద్దరూ ఉద్యోగస్తులైనప్పుడు ఇంటి భోజనం అన్ని వేళలా కుదరదు. ఏదో ఒక పూట బయట నుంచి తెచ్చుకుని పూట గడపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఇలా ఉండగా.. పెద్ద వయస్కులు, షుగర్ పేషంట్లు.. ఇలా వివిధ కారణాలతో చిరుధాన్యాలు, జొన్న రొట్టెలపై ఆధారపడుతున్నారు. పోనీ జొన్న రొట్టెలు చేసి పెడదామంటే ఇప్పటి గృహిణులందరికి అవి చేసే విధానం తెలీదు. మైదా పిండితో తయారయ్యే పరోటా, నాన్, తందూరి రోటీలలో పిండి పదార్థం తప్పితే అంతగా ప్రయోజనం ఉండదని, అదే జొన్న రొట్టెల్లో పీచుపదార్థం (ఎడిబుల్ ఫైబర్), మంచి పోషకాలతో పాటు సరళంగా జీర్ణమయ్యే గుణం ఉంటుందని న్యూట్రిషన్ రంగ నిపుణులంటున్నారు.

తయారు చేయటం అందరికి రాదు

చపాతీలు చేసినంత సులువుగా జొన్న రొట్టెలు చేయటం కుదరదు.. ఆకారణంగా రొట్టెలు తయారుచేసి విక్రయించేవారికి కాస్త ఆదరణ పెరుగుతోంది. జొన్న పిండి ఎక్కువ కాలం నిలువ చేయలేకపోవటం, కొద్ది మోతాదుల్లో జొన్నలను ఆడించలేకపోవడం వంటి కారణాలతో రొట్టెలను ఇంట్లో చేయడం అంత ఈజీ ఏం కాదని గృహిణుల అభిప్రాయం.

ఆహారపు అలవాట్లలో మార్పు

నాలుగేళ్ల క్రితం కరోనా, లాక్‌డౌన్ సమయాల్లో ఇళ్ల నుంచి బయటకు వెళ్లని పరిస్థితుల్లో అంతా స్వయంపాకం, రోగనిరోధకత, పౌష్టిక ఆహార ప్రాధాన్యతను ప్రజలు గ్రహించారు. అప్పట్లో ఇంటి భోజనం అలవాటు విశిష్టతను కూడా వారు చవిచూశారు. కరోనా కాలంలో చిన్న రుగ్మతలకు ఆస్పత్రులకు వెళ్లకపోవడానికి మారిన ఆహారపు అలవాట్లు, ఇంటి భోజనం వంటి కారణాలన్న నిజాన్ని తేలిగ్గా తీసిపారేయలేం.

రోగనిరోధక శక్తి పెంచుతుంది



జొన్న రొట్టెలు జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడమే కాక రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. కేవలం డయాబెటిక్స్, వృద్ధులకు అని కాకుండా సమాన్యులు కూడా జొన్న రొట్టెలను ఆహారంలో తీసుకుంటే మంచిది. జొన్నలు గ్లూటెన్-ఫ్రీ మరియు తక్కువ కార్బొహైడ్రేట్స్ కల్గి ఉంటాయి. నిత్యం ఆహారంలో తీసుకున్నా తప్పు లేదు. ఎక్కువ ప్రొటీన్‌లు కల్గి ఉండటంతో శాఖాహారులకు ఇది మరింత మేలు చేస్తుంది. మాంసం తీసుకోకపోవటం కారణంగా వెలితి పడే మాంసకృత్తులు, ఇతర పోషకాలు జొన్న రొట్టెలు, పప్పుదినుసులతో కాంపెన్‌సేట్ చేయగల్గుతాం. పైగా హృదయ, ఎముకల పటుత్వం మెరుగుపడుతుంది. ఐరన్ అధికంగా ఉండటం కారణంగా రక్త హీనతకు మేలు చేస్తుంది. మరీ అధికంగా తీసుకుంటే గ్యాస్, కడుపు ఉబ్బరం (బ్లోటింగ్) సమస్యలు తలెత్తవచ్చు.

శ్రీజ, డైటీషన్ (థెరాప్యూటిక్ డైట్)

అన్ని వయసుల వారికి మంచిదే



ప్రకృతి ఎవరికి ఏమి అవసరమో అవే అందించింది. మనవి ఉష్ణ ప్రాంతాలు, జొన్న సరైన ఆహారం. జొన్న రొట్టెల్లోని పీచు పదార్థాల కారణంగా అన్ని వయసుల వారికి ఇది బాగా జీర్ణం అవుతుంది. కాన్స్టిపేషన్ సమస్య ఉంటే తగ్గుతుంది. డయాబెటిస్ ఉన్న వారికి కూడా ఉపయోగకరం. రెస్టారెంట్లలో దొరికే నాన్‌లు, తందూరి రోటీలు మైదాతో చేసిన దానికన్నా ఇలా జొన్న రొట్టెలను తినటం ఎంతో మేలు చేస్తుంది. అయితే, కొంత మంది విక్రేతలు తొగరు (వెండి పొరలా కనిపించే పదార్థం) ఉపయోగిస్తున్నారు. ఇలా చేయరాదు. తగరు, ఇతర కార్సినోజన్స్ రానురాను క్యాన్సర్‌కు దారి తీసే ప్రమాదం ఉంది.

డా. శ్రీనివాస్, ఫిజీషియన్, శ్రీ సాయి హాస్పిటల్

రూ.10 గిట్టుబాటు అయితలేదు



మేలిమి రకం జొన్నలను కొని, పిండి పట్టించి రొట్టెలను చేసి విక్రయిస్తున్నాం. నాణ్యతా పరంగా రాజీ లేకుండా ఇస్తుండటంతో ఇక్కడి వారు కూడా మా రొట్టెలను ఆదరిస్తున్నారు. అయితే, విద్యుత్ ఇతరత్రా ఖర్చులు పెరగటంతో రూ.10 ఒకటి చొప్పున విక్రయించటం భారంగా మారింది. గిట్టుబాటు అవటంలేదు. రోజురోజుకూ గిరాకీ పెరిగింది. ఇంత మంచి ఆహారాన్ని అందిస్తున్న మా బోటి వారికి ప్రోత్సాహకం కల్గిస్తే మరికొంత మందికి ఉపాధి కల్గటమే కాక, జంక్‌ఫుడ్‌తో కస్టమర్స్ ఆరోగ్య హానికరం కాకుండా నివారించొచ్చు.

సరళ, జొన్న రొట్టెల విక్రేత, గాయత్రి నగర్

'బొటానికల్' వాకర్లు పాస్‌లను రెన్యూవల్ చేసుకోండి

గచ్చిబౌలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్స్‌లో నిత్యం వాకింగ్ చేసేవారు తమ పాసులను రెన్యువల్ చేసుకోవాలని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణారావు ఓ ప్రకటనలో తెలిపారు. నెల నెలా పాసులు తీసుకునేవారు ఇక నుంచి సంవత్సర పాసులను తీసుకుంటే బాగుంటుందని వివరించారు. ఏడాది పూర్తయిన వాకర్స్ తప్పకుండా తమ పాసులను రెన్యువల్ చేసుకుని గార్డెన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వాకర్స్ గార్డెన్స్ పార్కింగ్‌లోనే తమ వాహనాలను నిలుపుకోవాలని సూచించారు.

గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

- 433 గ్రాముల గంజాయి స్వాధీనం

హైదర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఎస్సై శ్రీలతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... హైదర్‌నగర్ రెయిన్‌బో ఆస్పత్రి సమీపంలో గంజాయి అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్సై శ్రీలతారెడ్డి, కానిస్టేబుల్స్‌తో కలిసి వెళ్లి దాడి చేసి జీవన్, చిన్నస్వామి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా గంజాయి అమ్ముతున్నట్లు అంగీకరరించారు. వారి వద్ద నుంచి 433 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 31, వంకాయ 28, బెండకాయ 55, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 23, కాకరకాయ 45, బీరకాయ 38, క్యాబేజీ 18, బీన్స్ 75, క్యారెట్ 35, గోబి పువ్వు 30, దొండకాయ 35, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 28, పై ధరలు ఈ రోజు ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

ఎస్టీపీలు పూర్తయితే మురుగు సమస్యకు పరిష్కారం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కోర్టు సమీపంలో డ్రైనేజీ సమస్య గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎస్టీపీలు పూర్తయితే నియోజకవర్గంలో మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించినట్లేనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు బుధవారం మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధికారులతో కలిసి రెయిన్‌బో విష్టా వద్ద ఉన్న ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణ పనులు, అంబేద్కర్ నగర్ భూగర్భ డ్రైనేజీ సమస్యను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మురుగునీటి శుద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్టీపీల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పనులు చివర దశలో ఉన్నాయని, వీటిని అందుబాటులోకి తెస్తే మురుగునీటి సమస్యకు పరిష్కారంతో పాటు దోమలబెడద తగ్గుతుందన్నారు. కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్‌తో కలిసి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

ఎంటమాలజీ సిబ్బందికి సేఫ్టీ కిట్ల పంపిణీ



కార్మికులకు సేఫ్టీ కిట్లను అందజేస్తున్న ఉప కమిషనర్ ప్రశాంతి, అధికారులు

గచ్చిబౌలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఎంటమాలజీ శాఖలో పనిచేసే కార్మికులు తమ విధి నిర్వహణలో తప్పకుండా సేఫ్టీ కిట్లను ధరించాలని ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. ఇక్కడ పనిచేసే కార్మికులు సుమారు 100 మందికి బుధవారం సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి అందజేసిన పరికరాలను తప్పకుండా వాడుకోవాలని ఆమె సూచించారు. కార్మికుల సౌలభ్యంకోసమే సంస్థ కిట్లను అందజేస్తుందని తెలిపారు. డ్రెస్సు, పనిముట్లు చేతులకు గౌజులు వేసుకొని విధులు నిర్వర్తించాలన్నారు. సబ్బులు, చేతులకు గ్లౌజులు, శానిటైజర్ బాటిల్స్, మాస్కులు, రెయిన్ కోట్, షూస్, క్యాప్, కొబ్బరినూనె, టవల్, బ్యాగ్, 11 రకాల వస్తువులతో కూడిన కిట్లను కార్మికులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్టు డాక్టర్ వెంకట మణికిరన్, అసిస్టెంట్ ఎంటమాలజిస్టు తనూజా, ఫీల్డ్ ఆఫీసర్లు, విశ్వప్రసాద్, లత, అబ్దుల్, మహేందర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



వసంతనగర్‌లో సొసైటీ సభ్యులతో సమావేశమైన అధికారులు

సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తాం : ఏఈ,ఏడీఈ

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సమస్యలుంటే చెప్పండి.. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని టీజీఎస్‌పీడీసీల్ చందానగర్ ఏడీఈ ఆదినారాయణ, వసంతనగర్ ఏఈ వాణి హామీ ఇచ్చారు. ఎండీ ముషారఫ్ అలీ ఆదేశాల మేరకు బుధవారం వసంతనగర్‌లో స్థానిక సొసైటీ సభ్యులతో సమావేశమయ్యారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు మేము రెడీగా ఉన్నా మీ సూచనలు, సలహాలతో పాటు సమస్యలను చెప్పాలని కోరారు. చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న కేబుల్ వైర్లు, స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయి. జీహెచ్‌ఎంసీతో కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఏడీఈ, ఏఈ హామీ ఇచ్చారు. ఎప్పుడు ఏ సమస్య ఉన్నా 24/7 ఫ్యూజ్ ఆఫ్ కాల్‌తో పాటు లైన్‌మన్, ఏఈ, ఏడీఈ, డీఈ అందుబాటులో ఉంటారన్నారు. సకాలంలో బిల్లులు చెల్లిస్తూ నాణ్యమైన సరఫరా పొందడం తమ హక్కుగా భావించాలని సూచించారు.

రోడ్డుపై వరదనీటిని తొలగించాలి : కార్పొరేటర్



ఇంద్రాహిల్స్‌లో రోడ్డుపై నిలిచిన వరదనీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీలో రోడ్డుపై వరదనీరు చేరి ఇబ్బందిగా మారిందని కాలనీ వాసులు కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆయన కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రోడ్డుమీద నిలిచిన వర్షంనీటిని వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే సీసీరోడ్డు మంజూరైందని త్వరలోనే పనులు ప్రారంభించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, వెంకట్‌నాయక్, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, నరసింహులు, సిద్దయ్య, సత్యనారాయణ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫస్ట్ ఎయిడ్ పుస్తక ఆవిష్కరణ



ఫస్ ఎయిడ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ జివి రమణ రావు, ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ వివిఎస్ రామచంద్ర

హైదర్‌నగర్, జూలై 2(ఆంధ్ర జ్యోతి): డాక్టర్స్‌డే సందర్భంగా శ్రీశ్రీహోలిస్టిక్ హాస్పటల్ నిజాంపేట యూనిట్ ప్రేమ బ్లాక్‌లో బుధవారం ఫస్ట్ ఎయిడ్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జివి రమణరావు చీఫ్‌గెస్ట్‌గా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సమయానికి ఇచ్చే ప్రాథమిక వైద్యసేవల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ పుస్తకం ఆస్పత్రి అత్యవసర విభాగం బృందం డాక్టర్ సూర్యతేజ రుద్ర రాజు, డాక్టర్ నవీన్ నిమ్మల నేతృత్వంలో రూపొందించారని వారిని అభినందించారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఛైర్మన్ డాక్టర్ వివిఎస్ రామచంద్రతో పాటు పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



క్యూబిక్ విజేతలతో జైదీప్‌రెడ్డి

రూబిక్స్ విజేతలకు బహుమతుల ప్రదానం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అశోకా వన్‌మాల్, వరల్డ్ క్యూబ్ అసోసియేటిక్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రూబిక్స్ క్యూబ్ పోటీలు నిర్వహించారు. సమస్యలకు ఆలోచనతో పరిష్కారం కనుగొనేందుకు చిన్నారులు, యువకులు పోటీ పడ్డారు. విజేతలకు మాల్ ఎండీ జైదీప్‌రెడ్డి సర్టిఫికెట్లు, మెమెంటోలను అందజేశారు.

● బండి రమేష్‌కు ఆహ్వానం



ఈనెల 4న కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులో వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలకు హాజరు కావాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్‌కు కాపు సంఘం నాయకులు ఆహ్వానం పలికారు. బుధవారం ఆయన్ని కలిసిన వారిలో అధ్యక్షులు భరత్‌కుమార్, రంగమోహన్, లక్ష్మయ్య, గంధం రాజు, పృథ్వీ, తదితరులు ఉన్నారు. - కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

నెక్సస్ మాల్‌లో డోమ్ ప్రత్యేక షోలు



నెక్సస్ మాల్‌లో ఏర్పాటు చేసిన 360 డోమ్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నెక్సస్ మాల్‌లో 360 ఇమ్మర్సివ్ డోమ్‌ను బుధవారం ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. నగరంలో తొలిసారిగా డోమ్ అనుభవాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. షాపింగ్, వినోదం, ఆనందం కోసం మాల్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐదు, ఆరు నిమిషాలు ఉండే ప్రత్యేక షోలు అందర్నీ ఆకట్టుకుంటాయని, అలాదిన్, క్వాంటంవరల్డ్, బ్లాక్‌హోల్ వంటి కథలతో కూడిన విజువల్స్ ఉన్నాయి. ఈ మాయాజాలాన్ని కుటుంబ సభ్యులతో కలిసి తిలకించవచ్చన్నారు. ఈనెల 13వ తేదీ వరకు షో అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఎంపీ రఘునందన్‌రావుకు పరామర్శ



ఎంపీ రఘునందన్‌రావుతో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు

హైదర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కుడికాలికి శస్త్రచికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చేరి చికిత్సపొందుతున్న మెదక్ ఎంపీ రఘునందన్‌రావును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

గొప్ప వైద్య వేత్త డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి


డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న డాక్టర్ రణదీప్ గులేరియా, డాక్టర్ ద్వారకనాథ్‌రెడ్డి తదితరులు

నల్లకుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో మూడు పద్మ అవార్డులను స్వీకరించిన తొలి వైద్యుడు, గొప్ప వైద్య వేత్త డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డి అని పలువురు వక్తలు అభివర్ణించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నార్త్ బ్రాంచ్ ఆధ్వర్యంలో 5వ ఐఎంఏ తెలంగాణ స్టేట్ కన్‌హ - 2025 కార్యక్రమంలో భాగంగా ప్రపంచ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఏఐజీ చైర్మన్ డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డి దంపతులను బుధవారం నగరంలోని కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎయిమ్స్ న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ రణదీప్ గులేరియా, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారకనాథ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి తన వైద్య ప్రయాణంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.సురేంద్రనాథ్, డాక్టర్ జి.ఆర్.గణేష్‌రావు, డాక్టర్ బి.సాయిసుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

11వ విడత ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీసీపీ సృజన, ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 11వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని ప్రారంభించామని మహిళ, చిన్న పిల్లల రక్షణ విభాగం డీసీపీ కె.సృజన తెలిపారు. బుధవారం సైబరాబాద్ కమిషనరేట్‌లో చైల్డ్ ప్రొటెక్షన్ సెల్, పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సృజన మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ప్రతి ఏటా జూలైలో ఆపరేషన్ ముస్కాన్‌ను పోలీసులు, చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ అధికారులతో కలిసి చేపడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జూలై 1 నుంచి 31 వరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి మహిళలు, చిన్నారులను అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు బాలకార్మికులను రక్షిస్తామని తెలిపారు. సమావేశంలో ఏసీపీ కె.సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా పిల్లల సంరక్షణ కమిటీ ప్రతినిధి కె.నాగేందర్‌రెడ్డి, మేడ్చల్ ప్రతినిధి రాజారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీలతతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

'సిగాచి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి'

హైదరాబాద్ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడిన సిగాచి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల వేదిక హైదరాబాద్ యూనిట్ అధ్యక్షుడు సురేష్ బాబు డిమాండ్ చేశారు. సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన భారీ పేలుడు, తద్వారా జరిగిన తీవ్ర ప్రాణనష్టం పైన మానవ హక్కుల వేదిక బృందం బుధవారం నిజనిర్ధారణ జరిపింది. ఇంకా శవాల వెలికితీత పూర్తి కాకపోవడం, కంపెనీ పేరు తప్ప యాజమాన్యం పేర్లు ఇప్పటికీ బయటికి రాకపోవడం, మృతుల కుటుంబాలకు సమాచారం అందకపోవడం వంటి విషయాలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. నిజనిర్ధారణ బృందంలో మానవ హక్కుల వేదిక హైదరాబాద్ ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, కమిటీ సభ్యులు వసంతలక్ష్మి, రోహిత్ ఉన్నారు.

'57 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

రాంనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దళితులలో అత్యంత వెనుకబడిన ఎంబీసీ 57 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని 57 ఎంబీసీ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ మాల దాసరి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బైరి వెంకటేష్ మాట్లాడుతూ దళితులకు వచ్చే అన్ని ఫలాలు అట్టడుగున ఉన్న 57 కులాలకు కూడా దక్కాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మద్దెల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'దేశ ప్రజల ప్రయోజనాలు ట్రంప్ వద్ద తాకట్టు'

హిమాయత్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజల ప్రయోజనాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దగ్గర మోదీ తాకట్టు పెట్టారని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలిఉల్లాఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూర్ ధర్మేంద్ర ఆరోపించారు. అమెరికాలో నివసిస్తున్న భారతీయులపై దాడులు జరుగుతున్నా.. మోదీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అమెరికాలో భారతీయులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం చలో అమెరికన్ కాన్సులేట్ కార్యక్రమాన్ని చేపట్టారు. హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి ప్రారంభమైన నిరసనను సమీపంలోనే అడ్డుకుని నేతలను అరెస్టు చేసి అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిరసన కార్యక్రమంలో సమాఖ్య నేతలు శ్రీనివాసులు, సల్మాన్‌బేగ్, కల్యాణ్, నాగరాజు, మధుకర్, సునీల్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కృషి చేయండి

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఎమ్మెల్సీ కవిత లేఖ

హైదరాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం దక్కేలా కృషి చేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం ఓ లేఖ రాశారు. రాష్ట్రపతి ఆమోదానికి బిల్లులు పంపి చాలాకాలం అవుతోందని, బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు ఆమోదం తెలిపేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

స్పోర్ట్స్ పాలసీలో విజన్ కొరవడింది

- శాట్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్పోర్ట్స్ పాలసీలో విజన్ కొరవడి.. లోపభూయిష్టంగా ఉందని శాట్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం అబిడ్స్‌లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక పోటీలకు క్రీడాకారులను సన్నద్ధం చేసేందుకు అవసరమైన హై పెర్ఫార్మెన్స్ అకాడమీల స్థాపనపై నూతన క్రీడా విధానంలో కనీస ప్రస్తావన లేదని విస్మయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా పెంపు, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు నెగ్గిన వారికి ఇచ్చే ఉద్యోగాలపై పాలసీలో స్పష్టత ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు. శాట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కోచ్‌ల క్రమబద్ధీకరణ, కొత్త కోచ్‌ల నియామకాలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంపై కోచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. స్టేడియాలు, స్పోర్ట్స్ స్కూళ్ల ఆధునీకరణపై దృష్టి పెట్టాలని వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు.

మణికొండలో రూ. కోటిన్నర విలువైన డ్రగ్స్ స్వాధీనం

- ఇద్దరు స్మగ్లర్స్ అరెస్ట్

నార్సింగ్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మణికొండ మున్సిపాలిటీ వైఎస్‌ఆర్ కాలనీలో రూ. కోటిన్నర విలువైన 650 గ్రాముల హెరాయిన్ డ్రగ్స్, 84 గ్రాముల పాపీస్ట్రా మాదక ద్రవ్యాలను ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు స్మగ్లర్స్‌ను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైఎస్ ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఇద్దరు వ్యక్తుల వద్ద డ్రగ్స్ ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా మాదక ద్రవ్యాలను రాజస్థాన్ నుంచి నగరానికి దిగుమతి చేసుకున్నట్లు తెపారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

పొంచి ఉన్న ముంపు..!

- వర్షాకాలం వచ్చినా నాలాల్లో పూడిక తీయని అధికారులు
- గత అనుభవాల దృష్ట్యా ఆందోళనకు గురవుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలు
- మురుగునీరు సాఫీగా వెళ్లకపోవడంతో విజృంభిస్తున్న దోమలు
- పట్టించుకోని అధికారులు


గచ్చిబౌలిలోని పీజేఆర్‌నగర్, గుల్షన్‌నగర్ నాలా


రాయదుర్గం ఫిరంగినాలా

రాయదుర్గం, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం వచ్చినా నాలాల్లో పూడిక తీయకపోవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా గచ్చిబౌలి డివిజన్‌లోని నానక్‌రాంగూడ, రాయదుర్గం, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో నాలాల్లో పూడిక తీయడం అధికారులు మర్చిపోయారు. అధికారులు చెప్పే మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతోంది. ఎప్పుడో వేసవిలోనే తీయాల్సిన పూడికను ఇప్పటి వరకు తీయకపోవడంతో లోతట్టు ప్రాంతాల వారు గత అనుభవాలను తలచుకుని ఆందోళనకు గురవుతున్నారు.

దోమలకు నిలయంగా నాలాలు

నాలాల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దోమలకు నిలయంగా మారాయి. దోమల విజృంభణతో రాత్రిపూట కంటిమీద కునుకు లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం కావడంతో ఇప్పటికే కొన్ని కాలనీల ప్రజలు జ్వరాల భారిన పడుతున్నారు. నాలాల్లో మురుగునీరు సాఫీగా వెళ్లే పరిస్థితి లేదు. దీనికితోడు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు రోడ్లపైకి చేరే అవకాశం ఉందని, దీంతో రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని చెబుతున్న అధికారులు.. నాలాల్లో పూడిక తీసి మురుగు నీరు సాఫీగా వెళ్లేందుకు అవసరమైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

నాలాల్లో పూడిక తీయాలి

వేసవిలో పూర్తి చేయాల్సిన నాలా పూడిక తీత పనులను ఇప్పటి వరకు చేపట్టలేదు. వర్షాకాలం రావడంతో నీరు సాఫీగా వెళ్లే మార్గం లేకపోవడంతో రోడ్లపైకి, ఇళ్లలోకి చేరే అవకాశం ఉంది. ఇప్పటికే దోమలతో కంటి మీద కునుకు లేకుండా పోతోంది. ఫాగింగ్ కూడా సక్రమంగా జరగడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

- మహేందర్, గౌలిదొడ్డి

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

ఇప్పటికే చాలా ప్రాంతాల్లో పూడిక తీత పనులు పూర్తి చేశాం. ఎక్కడైనా తీయకుంటే పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. వరదనీరు, మురుగునీరు సాఫీగా వెళ్లేలా చేస్తాం. ఫాగింగ్ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం.

- రజనీకాంత్, అసిస్టెంట్ మున్సిపల్ హెల్త్ ఆఫీసర్

ఎంటమాలజీ సిబ్బందికి సేఫ్టీ కిట్ల పంపిణీ


కార్మికులకు సేఫ్టీ కిట్లను అందజేస్తున్న ఉప కమిషనర్ ప్రశాంతి

గచ్చిబౌలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఎంటమాలజీ శాఖలో పనిచేసే కార్మికులు తమ విధి నిర్వహణలో తప్పకుండా సేఫ్టీ కిట్లను ధరించాలని ఉప కమిషనర్ ప్రశాంతి అన్నారు. ఇక్కడ పనిచేసే కార్మికులు సుమారు 100 మందికి బుధవారం సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి అందజేసిన పరికరాలను తప్పకుండా వాడుకోవాలని ఆమె సూచించారు. కార్మికుల సౌలభ్యంకోసమే సంస్థ కిట్లను అందజేస్తుందని తెలిపారు. డ్రెస్సు, పనిముట్లు చేతులకు గౌజులు వేసుకొని విధులు నిర్వర్తించాలన్నారు. సబ్బులు, చేతులకు గ్లౌజులు, శానిటైజర్ బాటిల్స్, మాస్కులు, రెయిన్ కోట్, షూస్, క్యాప్, కొబ్బరినూనె, టవల్, బ్యాగ్, 11 రకాల వస్తువులతో కూడిన కిట్లను కార్మికులకు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్టు డాక్టర్ వెంకట మణికిరన్, అసిస్టెంట్ ఎంటమాలజిస్టు తనూజా, ఫీల్డ్ ఆఫీసర్లు, విశ్వప్రసాద్, లత, అబ్దుల్, మహేందర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

'అమెరికా చేతిలో తొత్తుగా మోదీ'



గచ్చిబౌలిలో అమెరికా కాన్సులేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

హైదర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజల ప్రయోజనాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రధాని మోదీ తాకట్టు పెట్టారని ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో చలో అమెరికా కాన్సులేట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, దివాళా కోరు ఉగ్రవాద ప్రేరేపిత దేశం పాకిస్తాన్‌కు అమెరికా రెడ్ కార్పెట్ వేస్తూ తన సామ్రాజ్యవాద విష పోకడలను అనుసరిస్తోందని ధ్వజమెత్తారు. ఔర్ ఏక్ బార్ ట్రంప్ సర్కార్ అంటూ అమెరికాలో జరిగిన అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మోదీ ట్రంప్ గెలుపు కోసం భారతీయులతో మీటింగ్ ఏర్పాటు చేసి ట్రంప్‌ను గెలిపించాలని కోరడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా సామ్రాజ్యవాద అమెరికా నీచ పోకడలను మోదీ వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్య, మానస్ కుమార్, జనగాం రాజకుమార్, మహేష్, నవీన్, రాజు పాల్గొన్నారు.

ఎస్టీపీలు పూర్తయితే మురుగు సమస్యకు పరిష్కారం : మాధవరం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎస్టీపీలు పూర్తయితే నియోజకవర్గంలో మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించినట్లేనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు బుధవారం మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధికారులతో కలిసి రెయిన్‌బో విస్టా వద్ద ఉన్న ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణ పనులు, అంబేద్కర్‌నగర్ భూగర్భ డ్రైనేజీ సమస్యను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మురుగు నీటి శుద్ధి కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్టీపీల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పనులు చివర దశలో ఉన్నాయని, వీటిని అందుబాటులోకి తెస్తే మురుగునీటి సమస్యకు పరిష్కారంతో పాటు దోమలబెడద తగ్గుతుందన్నారు. కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్‌తో కలిసి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.



క్యూబిక్ విజేతలతో జైదీప్‌రెడ్డి

రూబిక్స్ విజేతలకు బహుమతుల ప్రదానం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అశోకా వన్‌మాల్, వరల్డ్ క్యూబ్ అసోసియేటిక్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రూబిక్స్ క్యూబ్ పోటీలు నిర్వహించారు. సమస్యలకు ఆలోచనతో పరిష్కారం కనుగొనేందుకు చిన్నారులు, యువకులు పోటీ పడ్డారు. విజేతలకు మాల్ ఎండీ జైదీప్‌రెడ్డి సర్టిఫికెట్లు, మెమెంటోలను అందజేశారు.



వసంతనగర్‌లో సొసైటీ సభ్యులతో సమావేశమైన అధికారులు

సమస్యలుంటే చెప్పండి.. పరిష్కరిస్తాం : ఏఈ, ఏడీఈ

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సమస్యలుంటే చెప్పండి.. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని టీజీఎస్‌పీడీసీఎల్ చందానగర్ ఏడీఈ ఆదినారాయణ, వసంతనగర్ ఏఈ వాణి హామీ ఇచ్చారు. ఎండీ ముషారఫ్ అలీ ఆదేశాల మేరకు బుధవారం వసంతనగర్‌లో స్థానిక సొసైటీ సభ్యులతో సమావేశమయ్యారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు మేము రెడీగా ఉన్నామీ సూచనలు, సలహాలతో పాటు సమస్యలను చెప్పాలని కోరారు. చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న కేబుల్ వైర్లు, స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయి. జీహెచ్‌ఎంసీతో కలిసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఏడీఈ, ఏఈ హామీ ఇచ్చారు. ఎప్పుడు ఏ సమస్య ఉన్నా 24/7 ఫ్యూజ్ ఆఫ్ కాల్‌తో పాటు లైన్‌మన్, ఏఈ, ఏడీఈ, డీఈ అందుబాటులో ఉంటారన్నారు. సకాలంలో బిల్లులు చెల్లిస్తూ నాణ్యమైన సరఫరా పొందడం తమ హక్కుగా భావించాలని సూచించారు.

రోడ్డుపై వరదనీటిని తొలగించాలి : కార్పొరేటర్


ఇంద్రాహిల్స్‌లో రోడ్డుపై నిలిచిన వరదనీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడ పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీలో రోడ్డుపై వరదనీరు చేరి ఇబ్బందిగా మారిందని కాలనీ వాసులు కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆయన కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రోడ్డుమీద నిలిచిన వర్షంనీటిని వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే సీసీరోడ్డు మంజూరైందని త్వరలోనే పనులు ప్రారంభించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, వెంకట్‌నాయక్, శివరాజ్‌గౌడ్, పోశెట్టిగౌడ్, నరసింహులు, సిద్దయ్య, సత్యనారాయణ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫస్ట్ ఎయిడ్ పుస్తక ఆవిష్కరణ


ఫస్ ఎయిడ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ జివి రమణ రావు, ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ వివిఎస్ రామచంద్ర

హైదర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): డాక్టర్స్‌డే సందర్భంగా శ్రీశ్రీహోలిస్టిక్ హస్పటల్ నిజాంపేట యూనిట్ ప్రేమ బ్లాక్‌లో బుధవారం ఫస్ట్ ఎయిడ్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జివి రమణరావు చీఫ్‌గెస్ట్‌గా హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సమయానికి ఇచ్చే ప్రాథమిక వైద్యసేవల ప్రాముఖ్యతను ఆయన వివరించారు. ఈ పుస్తకం ఆస్పత్రి అత్యవసర విభాగం బృందం డాక్టర్ సూర్యతేజ రుద్రరాజు, డాక్టర్ నవీన్ నిమ్మల నేతృత్వంలో రూపొందించారని వారిని అభినందించారు. కార్యక్రమంలో ఆస్పత్రి చైర్మన్ డాక్టర్ వివిఎస్ రామచంద్రతో పాటు పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎంపీ రఘునందన్‌రావుతో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు

ఎంపీ రఘునందన్‌రావుకు పరామర్శ

హైదర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కుడికాలి శస్త్రచికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చేరి చికిత్సపొందుతున్న మెదక్ ఎంపీ రఘునందన్‌రావును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

433 గ్రాముల గంజాయి స్వాధీనం

హైదర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. ఎస్సై శ్రీలతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... హైదర్‌నగర్ రెయిన్‌బో ఆస్పత్రి సమీపంలో గంజాయి అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్సై శ్రీలతారెడ్డి, కానిస్టేబుల్స్‌తో కలిసి వెళ్లి దాడి చేసి జీవన్, చిన్నస్వామి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా గంజాయి అమ్ముతున్నట్లు అంగీకరించారు. వారి వద్ద నుంచి 433 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

'బొటానికల్' వాకర్ పాస్‌లను రెన్యూవల్ చేసుకోండి

గచ్చిబౌలి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్స్‌లో నిత్యం వాకింగ్ చేసేవారు తమ పాసులను రెన్యువల్ చేసుకోవాలని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలకృష్ణారావు ఓ ప్రకటనలో తెలిపారు. నెల నెలా పాసులు తీసుకునేవారు ఇక నుంచి ఏడాది పాసులను తీసుకోవాలన్నారు. ఏడాది పూర్తయిన వాకర్స్ తప్పకుండా తమ పాసులను రెన్యువల్ చేసుకుని గార్డెన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.


మహిళ అదృశ్యం

చందానగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళ అదృశ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీవిద్య (30) అనే మహిళ మేడ్చల్ కరుణారామం నుంచి చందానగర్ పీజేఆర్ మలబార్ గ్రాండ్ హోమ్ రిహాబిలిటేషన్‌కు వచ్చి, ఈనెల 1న ఎవ్వరికి చెప్పకుండా పారిపోయింది. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గ్రాండ్ హోమ్ నిర్వాహకులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

చందానగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బైక్ అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా టెక్‌మాల్ మండలం, వెంకటపురం గ్రామానికి చెందిన ఎల్లంపల్లి నవీన్ (30) కొండాపూర్‌లో ఉంటూ కారు డ్రైవర్‌గా పనిచేస్తూ సొంతూరికి వెళ్లి నగరానికి వస్తున్నాడు. లింగంపల్లి నుంచి గచ్చిబౌలి వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా బుధవారం డోయిన్స్ కాలనీ సమీపంలో బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు. దీంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ అసుపత్రికి తరలించారు.

బండి రమేష్‌కు ఆహ్వానం



ఈనెల 4న కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులో వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలకు హాజరు కావాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్‌కు కాపు సంఘం నాయకులు ఆహ్వానం పలికారు. బుధవారం ఆయన్ని కలిసిన వారిలో అధ్యక్షులు భరత్‌కుమార్, రంగమోహన్, లక్ష్మయ్య, గంధం రాజు, పృథ్వీ తదితరులు ఉన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

నెక్సస్ మాల్‌లో డోమ్ ప్రత్యేక షోలు


నెక్సస్ మాల్‌లో ఏర్పాటు చేసిన 360 డోమ్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నెక్సస్ మాల్‌లో 360 ఇమ్మర్సివ్ డోమ్‌ను బుధవారం ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. నగరంలో తొలిసారిగా డోమ్ అనుభవాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. షాపింగ్, వినోదం, ఆనందం కోసం మాల్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఐదు, ఆరు నిమిషాలు ఉండే ప్రత్యేక షోలు అందర్నీ ఆకట్టుకుంటాయని, అలాదిన్, క్వాంటంవరల్డ్, బ్లాక్‌హోల్ వంటి కథలతో కూడిన విజువల్స్ ఉన్నాయి. ఈ మాయాజాలాన్ని కుటుంబ సభ్యులతో కలిసి తిలకించవచ్చన్నారు. ఈనెల 13వ తేదీ వరకు షో అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

గొప్ప వైద్యవేత్త డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి



డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న డాక్టర్ రణదీప్ గులేరియా, డాక్టర్ ద్వారకనాథ్‌రెడ్డి తదితరులు

నల్లకుంట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో మూడు పద్మ అవార్డులను స్వీకరించిన తొలి వైద్యుడు, గొప్ప వైద్యవేత్త డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డి అని పలువురు వక్తలు అభివర్ణించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నార్త్ బ్రాంచ్ ఆధ్వర్యంలో 5వ ఐఎంఏ తెలంగాణ స్టేట్ కనహ - 2025 కార్యక్రమంలో భాగంగా ప్రపంచ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఏఐజీ చైర్మన్ డాక్టర్ దువ్వూరి నాగేశ్వర్‌రెడ్డి దంపతులను బుధవారం నగరంలోని కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎయిమ్స్ న్యూఢిల్లీ మాజీ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ రణదీప్ గులేరియా, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారకనాథ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి తన వైద్య ప్రయాణంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.సురేంద్రనాథ్, డాక్టర్ జి.ఆర్.గణేష్‌రావు, డాక్టర్ బి.సాయిసుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

11వ విడత ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీసీపీ సృజన, ఉన్నతాధికారులు

హైదరాబాద్ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 11వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని ప్రారంభించామని మహిళ, చిన్న పిల్లల రక్షణ విభాగం డీసీపీ కె.సృజన తెలిపారు. బుధవారం సైబరాబాద్ కమిషనరేట్‌లో చైల్డ్ ప్రొటెక్షన్ సెల్, పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సృజన మాట్లాడుతూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ప్రతి ఏటా జూలైలో ఆపరేషన్ ముస్కాన్‌ను పోలీసులు, చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ అధికారులతో కలిసి చేపడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా జూలై 1 నుంచి 31 వరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి మహిళలు, చిన్నారులను అక్రమ రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు బాలకార్మికులను రక్షిస్తామని తెలిపారు. సమావేశంలో ఏసీపీ కె.సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా పిల్లల సంరక్షణ కమిటీ ప్రతినిధి కె.నాగేందర్‌రెడ్డి, మేడ్చల్ ప్రతినిధి రాజారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీలతతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

'సిగాచి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి'

హైదరాబాద్ సిటీ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడిన సిగాచి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల వేదిక హైదరాబాద్ యూనిట్ అధ్యక్షుడు సురేష్ బాబు డిమాండ్ చేశారు. సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన భారీ పేలుడు, తద్వారా జరిగిన తీవ్ర ప్రాణనష్టం పైన మానవ హక్కుల వేదిక బృందం బుధవారం నిజనిర్ధారణ జరిపింది. ఇంకా శవాల వెలికితీత పూర్తి కాకపోవడం, కంపెనీ పేరు తప్ప యాజమాన్యం పేర్లు ఇప్పటికీ బయటికి రాకపోవడం, మృతుల కుటుంబాలకు సమాచారం అందకపోవడం వంటి విషయాలు దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. నిజనిర్ధారణ బృందంలో మానవ హక్కుల వేదిక హైదరాబాద్ ఉపాధ్యక్షులు వెంకటనారాయణ, కమిటీ సభ్యులు వసంతలక్ష్మి, రోహిత్ ఉన్నారు.

'57 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

రాంనగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దళితులలో అత్యంత వెనుకబడిన ఎంబీసీ 57 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని 57 ఎంబీసీ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బైరి వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో తెలంగాణ మాల దాసరి కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బైరి వెంకటేష్ మాట్లాడుతూ దళితులకు వచ్చే అన్ని ఫలాలు అట్టడుగున ఉన్న 57 కులాలకు కూడా దక్కాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల దాసరి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మద్దెల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'దేశ ప్రజల ప్రయోజనాలు ట్రంప్ వద్ద తాకట్టు'

హిమాయత్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజల ప్రయోజనాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దగ్గర మోదీ తాకట్టు పెట్టారని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలిఉల్లాఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూర్ ధర్మేంద్ర ఆరోపించారు. అమెరికాలో నివసిస్తున్న భారతీయులపై దాడులు జరుగుతున్నా.. మోదీ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అమెరికాలో భారతీయులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం చలో అమెరికన్ కాన్సులేట్ కార్యక్రమాన్ని చేపట్టారు. హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి ప్రారంభమైన నిరసనను సమీపంలోనే అడ్డుకుని నేతలను అరెస్టు చేసి అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిరసన కార్యక్రమంలో సమాఖ్య నేతలు శ్రీనివాసులు, సల్మాన్‌బేగ్, కల్యాణ్, నాగరాజు, మధుకర్, సునీల్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి కృషి చేయండి

● బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఎమ్మెల్సీ కవిత లేఖ

హైదరాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు రాష్ట్రపతి ఆమోదించేలా కృషి చేయాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం ఓ లేఖ రాశారు. రాష్ట్రపతి ఆమోదానికి బిల్లులు పంపి చాలాకాలం అవుతోందని, బీసీలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లులకు ఆమోదం తెలిపేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

స్పోర్ట్స్ పాలసీలో విజన్ కొరవడింది

● శాట్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్పోర్ట్స్ పాలసీలో విజన్ కొరవడి.. లోపభూయిష్టంగా ఉందని శాట్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం అబిడ్స్‌లోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక పోటీలకు క్రీడాకారులను సన్నద్ధం చేసేందుకు అవసరమైన హై పెర్ఫార్మెన్స్ అకాడమీల స్థాపనపై నూతన క్రీడా విధానంలో కనీస ప్రస్తావన లేదని విస్మయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా పెంపు, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు నెగ్గిన వారికి ఇచ్చే ఉద్యోగాలపై పాలసీలో స్పష్టత ఇవ్వకపోవడాన్ని తప్పుబట్టారు. శాట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కోచ్‌ల క్రమబద్ధీకరణ, కొత్త కోచ్‌ల నియామకాలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడంపై కోచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. స్టేడియాలు, స్పోర్ట్స్ స్కూళ్ల ఆధునీకరణపై దృష్టి పెట్టాలని వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు.

మణికొండలో రూ. కోటిన్నర విలువైన డ్రగ్స్ స్వాధీనం

● ఇద్దరు స్మగ్లర్స్ అరెస్ట్

నార్సింగ్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): మణికొండ మున్సిపాలిటీ వైఎస్ఆర్ కాలనీలో రూ. కోటిన్నర విలువైన 650 గ్రాముల హెరాయిన్ డ్రగ్స్, 84 గ్రాముల పాపీస్ట్రా మాదక ద్రవ్యాలను ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు స్మగ్లర్స్‌ను అరెస్టు చేశారు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. వైఎస్ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ఇద్దరు వ్యక్తుల వద్ద డ్రగ్స్ ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు ఆ ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా మాదక ద్రవ్యాలను రాజస్థాన్ నుంచి నగరానికి దిగుమతి చేసుకున్నట్లు తెపారు. విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

వికాసం ఎప్పుడొచ్చేనో!

- రుణాల కోసం దరఖాస్తుదారుల ఎదురు చూపులు
- కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో రాజీవ్ యువ వికాసానికి 4,688 మంది దరఖాస్తు
- మొదటి విడతలో రూ.50 వేల లోపు వారికి ఛాన్స్?



రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు (ఫైల్)

కుత్బుల్లాపూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగ యువతతో పాటు ఉపాధి కోసం ఎదురు చూస్తున్న వారిని స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. రూ.50 వేల వరకు పూర్తిగా ప్రభుత్వమే చెల్లించేలా, రూ. ఒక లక్ష నుంచి 2 లక్షల వరకు రుణం తీసుకున్న వారికి 90 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రూ.2 లక్షలకు పైగా తీసుకున్న వారికి 80 శాతం సబ్సిడీ అందజేస్తామని తెలిపింది. ఈ రుణాలను ఆయా కార్పొరేషన్ల పూచీకత్తుతోనే ఇవ్వనున్నట్లు సమాచారం. రాజీవ్ యువ వికాశం కింద రుణాలు పొందేందుకు ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించగా, పెద్ద సంఖ్యలో యువత దరఖాస్తు చేసుకున్నారు

● కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఉన్న రంగారెడ్డినగర్, సుభాష్‌నగర్, కుత్బుల్లాపూర్ డివిజన్ల నుంచి మొత్తం 4,688 మంది దరఖాస్తు చేసుకున్నారని అధికారులు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన రుణాలను ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆచరణలోకి రాకపోవడంతో దరఖాస్తుదారులు కొంత నిరుత్సాహంగా ఉన్నారు. ఎప్పుడు ఇస్తారో కూడా ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో రుణాలు వాస్తాయో.. రావోనని సందేహం వ్యక్తం చేస్తున్నారు.

వేలలో దరఖాస్తులు..

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్ల నుంచి మొత్తం 4688 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్సీలు 1113 మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో రూ.50 వేల కోసం 46 మంది, రూ. లక్ష కోసం 12 మంది, రూ.2 లక్షలకు పైగా 1055 మంది దరఖాస్తు చేసుకున్నారు.

● బీసీలు 2296 మంది రుణం కోసం దరఖాస్తు చేసుకోగా, వీరిలో రూ.50 వేల కోసం 122 మంది, ఈబీసీలు 233 మంది, రూ.2 లక్షలకు పైగా రుణం కోసం 1941 మంది ఉన్నారు.

● ఎస్టీలు 105 మందిలో రూ.50 వేల కోసం నలుగురు, రూ. ఒక లక్షల కోసం ముగ్గురు, రూ.2 లక్షలకు పైగా రుణం కోసం 98 మంది దరఖాస్తు అందజేశారు.

● ఈబీసీలు 384 మంది యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. మైనార్టీలు 760 మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో రూ.50 వేల కోసం 37 మంది, రూ. ఒక లక్షల కోసం 191 మంది, రూ.2 లక్షలకు పైగా 532 మంది, , క్రిస్టియన్లు 30 దరఖాస్తులు రాగా,అందరూ రూ.50 వేల కోసం దరఖాస్తు చేసుకున్నారు.

బ్యాంకుల వారీగా అందజేత

రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కోసం వచ్చిన దరఖాస్తులను సర్కిల్ అధికారులు కొన్ని రోజుల క్రితం పరిశీలించారు. వాటిని దరఖాస్తుదారుడి బ్యాంకు ఖాతాల వారీగా విభజించి కుత్బుల్లాపూర్ పరిధిలోని 24 బ్యాంకులకు పంపించారు రూ.50 వేల వరకు రుణం కోసం చేసుకున్న వారందరికీ మొదటి విడతలోనే రుణం మంజూరు చేయనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

బ్యాంకులకు పంపించాం



రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కోసం అందిన దరఖాస్తులను పరిశీలించాం. ప్రతి దరఖాస్తును దరఖాస్తుదారిడి ఖాతాలున్న బ్యాంకులకు పంపించాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి కార్యాచరణ ఉంటుంది.

నర్సింహ, కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీ

సమ్మెను జయప్రదం చేయాలి

●సీఐటీయూ నాయకుడు చంద్రశేఖర్



సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు

నిజాంపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రగతినగర్‌లోని మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం ఆయన కార్మికులతో సమావేశమై సమ్మె పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే కార్యక్రమానికి బీజేపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కార్మిక సంఘాలు లేని భారతదేశాన్ని పెట్టుబడి దారులు, కార్పొరేట్ శక్తులకు బహుమతిగా ఇచ్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న నిర్వహించే సమ్మెకు ప్రజలు, ప్రజాతంత్రవాదులు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చెన్నయ్య, సత్యనారాయణ, నాగేష, నర్సింహ బాలస్వామి, నర్సింగరావు, రమేష్, మణి, లక్ష్మి, యాదమ్మ, వెంకటమ్మ,బుజ్జమ్మ, అలివేలు, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రన్న కాలనీలో సమస్యలు పరిష్కరించండి

దుండిగల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఇంద్రన్న కాలనీలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి బుధవా రం పర్యటించి స్థానికంగా నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ అధికారులతో మాట్లాడిన ఆయన ఇంద్రన్న కాలనీలో పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, స్థానికులు లక్ష్మణ్, రాంచంద్రనాయక్, వెంకట్‌రెడ్డి,శ్రీనివాస్ రావు, శ్రీరాంరెడ్డి, సరిత, నవ్య, ధనలక్ష్మి, సత్యవతి, వెంకట్రావు, స్వామి, ఎల్లయ్య, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



నూతన అధ్యక్షుడిని కలిసిన బీజేపీ శ్రేణులు

బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రాంచంద్రరావును పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నందనం దివాకర్, గిరివర్ధన్‌రెడ్డి, విఘ్నేష్, రావుల శేషగిరి, మురళి, సాయినాథ్ నేత, తదితరులు పాల్గొన్నారు.

-గాజులరామారం, జూలై 2 (ఆంధ్రజ్యోతి)



సమావేశంలో మాట్లాడుతున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

ఖర్గే సభను విజయవంతం చేయాలి

● కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి

షాపూర్‌నగర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎల్బీ స్టేడియంలో ఈనెల 4వ తేదీన జరిగే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమావేశానికి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి కోరారు. ఖర్గే సభకు జనసమీకరణపై చర్చించేందుకు బుధవారం గాజులరామారం డివిజన్ హెచ్‌ఏఎల్ కాలనీలోని సిటీప్లేస్ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమావేశం నిర్వహించారు. హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కో-ఆర్డినేటర్లు శశికళా యాదవరెడ్డి, గజ్జల కాంతం, ఏపీ మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ, సభకు ముఖ్య నాయకులందరూ హాజరై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సందేశాన్ని అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని కోరారు.



బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్రరావును పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్ బుధవారం కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్‌రాజు, గండిరాజు యాదవ్, జగన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. -జీడిమెట్ల,జూలై 2 (ఆంధ్రజ్యోతి)



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు పీఏసీఎస్ అభివృద్ధిని వివరిస్తున్న సంఘం సభ్యులు

దూలపల్లి పీఏసీఎస్‌కు ఎమ్మెల్యే అభినందనలు

పేట్‌బషీరాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) సభ్యులు ఇటీవల ఐఎస్ఓ హెచ్‌వైఎం సర్టిఫికెట్‌ను అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను బుధవారం జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఆయన నివాసంలో కలిశారు. అనంతరం బ్యాంక్ లావాదేవీలు, అభివృద్ధిని ఎమ్మెల్యేకు వారు వివరించగా ఆయన అభినందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు నరేందర్ రాజు, వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, డైరెక్టర్లు మధుసూదన్, మల్లేశం, కృష్ణయాదవ్, నరేందర్, మదన్‌రావు, ఏ.సత్యనారాయణ, సీఈఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆటోలో పోగొట్టుకున్న నగదు, బంగారం బ్యాగు అప్పగింత

జీడిమెట్ల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఆటోలో నిండు గర్భిణి పోగొట్టుకున్న నగదు, బంగారం ఉన్న బ్యాగును కొనుగొని, బాధితురాలికి తిరిగి అప్పగించారు జీడిమెట్ల క్రైమ్ సిబ్బంది. జీడిమెట్ల క్రైమ్ సీఐ కనకయ్య తెలిపిన వివరాల ప్రకారం.. షాపూర్‌నగర్‌లోని సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన అనిత భీంరావు అనే మహిళ తన సోదరితో కలిసి బుధవారం ఉదయం డెలివరీ కోసం ఆటోలో వచ్చి షాపూర్‌నగర్ చౌరస్తాలో దిగింది. ఆ సమయంలో రూ.50 వేల నగదు, మూడు గ్రాముల బంగారం ఉన్న బ్యాగును ఆటోలోనే మరిచిపోయి వెళ్లిపోయింది. తర్వాత విషయం గ్రహించిన ఆమె ఆటో నెంబర్ గుర్తు లేకపోవంతో బోరున విలపించింది. వెంటనే తేరుకొని జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా ఆటోను గుర్తించారు. బ్యాగును స్వాధీనం చేసుకుని అనితకు అందజేశారు. పోగొట్టుకున్న డబ్బు, బంగారాన్ని అప్పగించిన పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపింది.

ఇంటి పరిసరాల్లో నీరు నిలువకుండా చూసుకోవాలి



దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

పేట్‌బషీరాబాద్, జూలై 2 (ఆంధ్ర జోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో దోమల నివారణపై విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటమాలజీ సూపర్ వైజర్ ఎండీ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ, నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇళ్లలోని నీటి సంపులు, డ్రమ్ములు, పూలకుండీలను వారానికోసారి తప్పక శుభ్రం చేసుకోవాల న్నారు. బిల్డింగ్‌లపై నీరు నిలువకుండా చూసుకోవడంతో పాటు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అప్పుడే దోమల వృద్ధిని అడ్డుకోగలమన్నారు. పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తిపై కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : పార్కు స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తిపై హైడ్రా అధికారుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్ల గ్రామంలోని సర్వే నంబర్ 214,218లో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఏర్పాటైన రుక్మిణి ఎస్టేట్స్‌లో దాదాపు 4500 గజాల పార్కు స్థలముంది. తప్పుడు పత్రాలు సృష్టించి ఓ వ్యక్తి ఆ స్థలాన్ని కబ్జా చేస్తుండటంతో గత నెల 28వ తేదీన కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయ అధికారులకు, హైడ్రా అధికారులకు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా అధికారులు మూడు గంటల్లోనే పార్కు స్థలంలో నిర్మించిన గదితో పాటు ప్రహరీని కూల్చివేశారు. అంతే కాకుండా ఆ స్థలం మళ్లీ ఆక్రమణకు గురవకుండా చుట్టూ ప్రహరీ నిర్మించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఇలా ఉండగా, హైడ్రా అధికారి నరేష్ ఫిర్యాదు మేరకు పార్కు స్థలాన్ని ఆక్రమిస్తున్న ముద్దాపురం ప్రభాకర్‌గౌడ్‌పై కేసు నమోదు చేశామని సీఐ విజయవర్ధన్ తెలిపారు.



మొక్కను నాటుతున్న కమిషనర్ కృష్ణారెడ్డి తదితరులు

నాటిన ప్రతి మొక్కనూ బతికించుకోవాలి

●కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి

పేట్ బషీరాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : 'తెలంగాణ రైజింగ్ 2047'లో భాగంగా కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో బుధవారం ఊర చెరువు కట్టపై కమిషనర్ ఎస్.కృష్ణారెడ్డి సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మొక్కలను నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్క బతికి ఉండేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ నెలలో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేస్తామని, వాటిని యజమానులు నాటి సంరక్షించాలని కోరారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం: ఆవాజ్

షాపూర్‌నగర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని ఆవాజ్ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ అన్నారు. షాపూర్‌నగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం ఆవాజ్ మేడ్చల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ, మైనార్టీల పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం వంటి సమస్యలతో పాటు లౌకిక, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పని చేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అన్నారు. ఆవాజ్ తృతీయ రాష్ట్ర మహాసభలు ఈనెల 13, 14 తేదీల్లో గద్వాల పట్టణంలో నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో రాష్ట్రంలో మైనార్టీల స్థితిగతులపై చర్చించి తీర్మానాలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎండీ ఫయాజ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ గౌస్, కోశాధికారిగా ఎస్‌కే బురాన్‌లను ప్రకటించారు.

'యాజమాన్యమే బాధ్యత వహించాలి'

షాపూర్‌నగర్, జులై 2(ఆంధ్రజ్యోతి): సిగాచీ పరిశ్రమలో జరిగిన రియాక్టర్ పేలుడు ఘటన మానవ తప్పిదమేనని, పరిశ్రమ యాజమాన్యం, పీసీబీ అధికారులు బాధ్యత వహించాలని జాగృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు శివపార్వతి మండిపడ్డారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, నాలుగు రోజుల కిందట జరిగిన రియాక్టర్ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు ఎంతమంది కార్మికులు చనిపోయారో కూడా లెక్కతేలక బంధువులు అయోమయంలో ఉన్నారని, సాధ్యమైనంత త్వరగా భవన శిథిలాలను తొలగించి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించాలన్నారు. ప్రభుత్వం చనిపోయిన ఒక్కో కార్మిక కుటుంబానికి కోటి రూపాయలు ప్రకటించినా, వారికి న్యాయం జరిగేలా అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఫిర్యాదుపై వెంటనే స్పందించిన హైడ్రా మాన్‌సూన్ టీమ్

● నీరు వెళ్లేందుకు రోడ్డు పక్కన కాలువ ఏర్పాటు

దుండిగల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : వరద నీటితో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించడానికి హైడ్రా ఆధ్వర్యంలో బుధవారం మాన్‌సూన్ టీంలు రంగంలోకి దిగాయి. సాయిబాబానగర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్టాండ్ ప్రధాన రోడ్డుపై వరదనీరు మోకాళ్లలోతు నిలిచింది. దీంతో బస్టాండ్‌లో కాకుండా నడిరోడ్డుపై బస్సులను ఆపుతున్నారు. బస్సు ఆగినప్పుడు బస్సుల్లోంచి దిగిన మహిళలు నీటిలో నుంచే వెళ్లాల్సి వస్తోంది. గత పది రోజుల వ్యవధిలో ఇద్దరు వృద్ధులు బస్సు దిగుతూ ఆ నీటిలో పడిపోయారని స్థానికులు చెప్తున్నారు.

కాగా, రోడ్డుపై వరద నీరు నిలుస్తోందని స్థానికులు గాజులరామారం అధికారులకు ఫిర్యాదు చేయగా, ఆ సమస్య హైడ్రా చూస్తోందని, హైడ్రా, డీఈ, ఏఈలను సంప్రదించాలని అక్కడి అధికారులు సూచించారు. హైడ్రా అధికారులను సంప్రదించగా, మాన్‌సూన్ టీంను పంపిస్తామని హామీ ఇచ్చారు. బుధవారం ఉదయం నేరుగా సాయి బాబానగర్ బస్టాండ్ వద్దకు నలుగురు సిబ్బంది గడ్డపారలు, పారలతో వచ్చి ఐదు మీటర్ల దూరం రోడ్డు పక్కన కాలువ తవ్వారు. అయితే, అక్కడ రోడ్డు ఎగుడు, దిగుడు ఉండడం వల్ల ఆ కాలువ నుంచి నీరు వెళ్లే పరిస్థితి లేకుండాపోయింది. సమస్య పరిష్కారం కాకపోయినప్పటికీ హైడ్రా అధికారులు తక్షణమే స్పందించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ ఇలాంటి సమస్యలన్నా హైడ్రాకు నేరుగా లేదా వాట్సాప్‌లో ఫిర్యాదు చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి రాజు తెలిపారు. సమస్యలపై 9000113667 నెంబర్‌కు ఫొటోను, లొకేషన్‌ను పంపిస్తే సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.